నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం మార్చి 23, 2024 www.navatelangana.com

చలివేంద్రం ప్రారంభం



బాలానగర్ : రాజన్న యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ రహదారి బస్టాండ్ కూడాలి వద్ద శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలనగర్ మండల ఎస్ఐ త్రిపాజి , మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో చాలా వేడిగా ఉంది అలాగే ప్రజలు దప్పికతో ఉండడం జరుగుతుంది అందుకని ప్రజలు కు దహనం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి, హరసింగ్, శ్రీనివాసు యాదవ్ కుర్వ శ్రీను , నీటి దాత బిచ్చు నాయక్, మధు, రమేష్ నాయక్, మంగలి శ్రీకాంత్, కళ్లెం యాదయ్య, వెంకటేష్ , రొయ్యల సతీష్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన



బాలానగర్ : బాలానగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోపరేటివ్ సొసైటీ యూని యన్ హైదరాబాద్ పరిమళాదేవి మాట్లా డుతూ జాతీయ బ్యాంకుల మాదిరిగానే సహకార సంఘం బ్యాంకులు కూడా రైతులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉన్నాయని అన్నారు. సహకార సంఘం ద్వారా రైతులు రుణాలు పొందవచ్చని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి పరిమళ దేవి .జే ఆర్-ఫాకల్టీ సంగీత, వసంత , విజయ లక్ష్మి ఫాకల్టీ పాల్గొని రైతులకు సంఘాల నుంచి స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు డిపాజిట్, సంఘ లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాధత్ ఆడిటర్, సెక్రటరీ, సహకార సంఘం సీఈవో శ్యాంసుందర్, సిబ్బంది, రవీంద్ర చారీ, రామయ్య, రైతులు పాల్గొన్నారు.

తగాదాలకు కేంద్రాలు 'రిజర్వాయర్లు'

- 2013 జీవోను పట్టించుకోని అధికారులు
- వివాదానికి వస్తున్న రెడ్లు , ఎస్సీలు ,ముష్టి గొల్లలు
- కృష్ణానది లోను విశాఖపట్నం చేపల వృత్తిదారులదే పై చేయి
- నిబంధనలు పాటించి తగాదాలు నివారించాలి

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి :
సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా ఏర్పాటుచేసిన రిజర్వాయర్లు మత్స్య వేటదారులకు విభాగాల కేంద్రంగా మారాయి. 2013కు ఉన్న నిబంధనల మేరకు తెలుగు మత్స్య కార్మికులు మాత్రమే రిజర్వాయర్లలో చేపల వృత్తిని కొనసాగించాలని నిబంధనలు ఉన్నాయి. నిబంధనలను బేఖాత చేస్తూ రెడ్లు ముష్టిగొల్లలు ఎస్సీలు సైతం చేపల వేటకు ఆటంకంగా మారారు. రిజర్వాయర్లలోనే కాదు కృష్ణా నదిలో సైతం సమీప ప్రాంతాల వారిని కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మత్స్య కార్మికులు మత్స్య సంపదను అక్రమంగా తరలించకపోతున్నారని మచ్చ కార్మిక సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల మేరకు నిజమైన వృత్తిదారులకే చేపల వృత్తికి అవకాశం ఇయ్యాలని వారు కోరుతున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎల్లూరు జొన్నల బొగుడ గుడిపల్లి సింగోటం రిజర్వా యర్లను చేశారు. చేపల పెంపు దలకు ఈ రిజర్వాయర్లు అనుకూలంగా ఉంటాయి. 2013 కంటే ముందే ఇక్కడ సొసైటీలు ఉండడం చేత మత్స్య కార్మికులు ముదిరాజులు గంగపుత్రులకే చేపల వేటకు అవకాశాలు ఉన్నాయి. ఈ రిజర్వాయర్ల పరిధిలో భూములు కోల్పోయామని చెబుతున్న కొంతమంది చేపల వేటకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. చేపల వేటకు నిబంధనలను అతిక్రమించి ఇస్తే 2013 చట్టాన్ని అతిక్రమించినట్లు అవుతుంది. భూస్వాములకు రైతులకు భూములు కోల్పోతే పరిహారం ఇచ్చిన తర్వాత చేపల వేటలో భాగస్వామ్యలను ఎలా చేస్తారని మత్స్య కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అయితే ఈ రిజర్వాయర్లలో నీళ్లు ఉన్నంత కాలం చేపల వృత్తిని కొనసాగించాలి. నీళ్లు లేనట్టయితే పంటలను సాగు చేసుకునే అవకాశం ఆ జీవోలో ఉంది. అయితే గుడిపల్లి గౌదేపల్లి గ్రామ మత్స్య కార్మికులు గత కొంతకాలంగా చేపల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారు.





అయితే కొంతమంది రెడ్డి ఎస్సీ బీసీ సామాజిక వర్గానికి చెందినవారు పాము వేట కొనసాగిస్తామని తరచుగా వస్తున్నారు. ఒప్పో రిజర్వాయర్లో మత్స్య పారిశ్రామిక అధికారి 1,54,000 పైగా నీది చెల్లిస్తున్నారు. 74 '43 జీవుల ప్రకారం చేపలు పట్టే వృత్తిదారులకే తెలుగు గంగపుత్రులకే అవకాశం కల్పించాలి. గుడిపల్లి ల 130 మంది ఒక జొదే పెల్లిలో 400 మంది మచ్చ కార్మికులు ఉన్నారు. జొన్నల బగుడలో మరో 600 మంది చేపల వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 25 వేల మంది మత్స్య కార్మికులు ఉన్నారు. 6000 పైచిలుకు చిన్న పెద్ద చెరువులు ఉన్నాయి. రిజర్వాయర్లు చెరువులు కృష్ణ తుంగభద్ర నదిలో సైతం చేపల వేట వివాదాస్పదంగా మారింది. గోవిందపల్లి కోడేరు మండలం మాచినేని పెళ్లి బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి ల సైతం ఇవాళ జరుగుతున్నాయి. వందల సంవత్సరాల నుండి చేపల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న తెలుగు గంగపుత్ర సామాజిక వర్గానికి ఉపాధి లేకుండా చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని గుడిపల్లి రిజర్వాయర్ చేపల వేట విషయంలో రెండు గ్రామాల మధ్య గత కొంతకాలంగా గొడవ చోటు చేసుకుంటుది. గుడిపల్లి గౌర్దేపల్లి.గ్రామానికి చెందిన వారితో పాటు, నర్సాయిపల్లి గ్రామానికి చెందిన వారు చేపలు మేం పడుతామంటూ ముందుకు రావడంతో ఇరు గ్రామస్థుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి వివాదాన్ని సద్దుమణిగించే ప్రయత్నం చేశారు.

2013 చట్టం ప్రకారం..

గంగపుత్ర ముదిరాజులకే అవకాశం కల్పించాలి..

నాగర్ కర్నూల్ జిల్లాలో వందలాది చెరువులు ఉన్నాయి. భారీ రిజర్వాయర్లు నాలుగు ఉన్నాయి. 2013 కంటే ముందు ఈ ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. 2013 కంటే ముందు నిర్మించిన రిజర్వాయర్లలో తెలుగు గంగపుత్ర సామాజిక వర్గానికి వేటకు అవకాశం కల్పించాలి. ఈ మధ్యలో వచ్చిన రిజర్వాయర్లో లైసెన్సుల ద్వారా అవకాశం కల్పించాలి. ముఖ్యంగా జిల్లా అధికారులు నిబంధనల మేరకు అర్హులకే చేపల వేట అవకాశం కల్పించాలి. లేనిచో మత్స్య కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

- వాకిట్ ఆంజనేయులు, మత్స్య కార్మిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ,నాగర్ కర్నూల్.



ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్

జడ్చర్ల : ఉపాధి హామీ కూలీలకు వెంటనే కూలి డబ్బులు చెల్లించాలని , ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జడ్చర్ల మండల ంలోని 15 నుంచి 20 గ్రామాలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా పనిచేస్తున్న ఉపాధి కూలీలకు డబ్బులు ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. కొలతల విధా నాన్ని రద్దు చేయాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ. 800లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులు ప్రారం భమై నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కూలి డబ్బులు చెల్లించక పోవడం దారుణమని అన్నారు. ఉపాధి పనులు జరిగే ఏ ఒక్క ఊర్లో ఇప్పటివరకు కూలి డబ్బులు రాలేదని, ఎండలు ముదురుతున్న సందర్భంగా కనీసం మంచినీటి సౌకర్యం కల్పించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పని ప్రదేశాల్లో చిన్నపాటి దెబ్బ తగిలిన వైద్య సదుపాయం లేక ఉపాధి కూలీలు చాలా అవస్థలు పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వం , సంబంధిత అధికారులు ఉపాధి కూలీల కూలి డబ్బులు, మౌలిక సదుపా యాల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపాధి కూలీలను సమీకరించి జిల్లా , మండల ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈర్లపల్లి యాదయ్య ఉపాధి కూలీలు బీ. పెంటయ్య, రవి, కిరణ్ ,వివేక్, నక్క వెంకటమ్మ మనెమ్మ, కుమ్మరి జంగయ్య, ఏ మల్లేష్ ,గోద జంగయ్య,భాగ్యశ్రీ,ఏసుజాత, రామేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

నేటి వర్ధంతి సభను జయప్రదం చేయండి

మహబూబ్‌నగర్ : దేశ స్వతంత్ర పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన భగత్ సింగ్, రాజ్‌గురు సుఖదేవుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని టీఎఫ్‌టీయూ రాష్ట కార్యదర్శి ఎస్‌ం ఖలీల్ శుక్రవారం కోరారు. శని వారం ఉదయం 6:30 గంటలకు స్థానిక మహబూబ్‌నగర్ రాజేంద్రనగర్ లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద భగత్ సింగ్ ,రాజ్ గురు సుఖదేవుల వర్ధంతి సభలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్మికులు, ప్రజలు, మేధావులు, విద్యా ర్థులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చే శారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తమ ప్రాణాలను ఆ ముగ్గురు వీరులు బలిదానం చేశారన్నారు. భారతదేశం లౌకిక రాజ్యాంగా ఉండాలని, ఆర్థిక, సామాజిక, సమానత్వం ఉండాలని స్వాతం త్రోద్యమ అమరవీరులు ఆకాంక్షించినట్లు తెలిపారు. భారత స్వాతం త్ర్య ఉద్యమంలో ఎలాంటి సంబంధం లేని వారు స్వాతంత్ర్య ఉద్య మానికి ద్రోహం చేసి బ్రిటిష్ వారితో మిలాఖత్ అయిన వారి వార సులు అధికా రంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు పాలకులు దేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని తాకట్టు పెట్టి బహుళ జాతి కంపెనీలకు సహజ వన రులను, దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశ రాజ్యాంగాన్ని మారు స్తామని ఇవాళ భారతీయ జనతా పార్టీ ఎంపీ స్థాయి నాయ కులు మాట్లాడు తున్నారన్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ, ఉమ్మడి పౌరస్మృతి లాంటి చట్టాలతో ఈ దేశ విభిన్న సంస్కృతుల సమ్మేళనాన్ని కలుషితం చేస్తున్నారని విమర్శి ంచారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా భగత్ సింగ్ ,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల వర్ధంతిసభను జయప్రదం చేయాలని కోరారు.

ఖాళీ అవుతున్న బీఆర్ఎస్..
పుంజుకుంటున్న కాంగ్రెస్, బీజేపీ

హన్వాడ : మండలంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఖాళీ అవుతోంది. కాంగ్రెస్ , బీజేపీలు పుంజుకుంటున్నాయి. గతంలో హన్వాడ మండలం బీఆర్ ఎస్ కంచుకోటగా ఉంది.. కానీ ఈ ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పొందడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో తాజా,మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు మండల నాయకులు ఇతర పార్టీల వైపు మొగ్గు చూయిస్తున్నారు. బీఆర్ ఎస్‌ను వీడి కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. మండలంలో ఇప్పటికే 14 మంది మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిగతా కొంతమంది నేడో రేపు పార్టీలు మారే అవకాశాలు లేకపోలేదు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో 14 మంది ఎంపీటీసీలు ఉన్నారు వారు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అటు ఇటు ఊగిసలాడుతున్నారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎంపీటీసీలు ఉన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు డబ్బులు వెదజల్లుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. డబ్బుల మోజులో ఎంపీటీసీలు ఇరు పార్టీ నాయకులను కలిసి తమ మద్దతు మీకేనని లోలోపల తెలుపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఒక్కో ఎంపీటీసీకి రెండు లక్షలు ఇరు పార్టీల అభ్యర్థుల నుంచి తీసుకున్నట్లు సమాచారం. నేడో రేపో ఎమ్మెల్సీ ఎన్నికల దగ్గర పడుతుండగా తమకు అనుకూలమైన ఓటర్లను క్యాంపులకు తీసుకెళ్ళేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఎంపీటీసీలను క్యాంప్‌లకు తీసుకపోయినా వారి కుటుంబ సభ్యులకు డబ్బులు మూట చెప్పి తమకు అనుకూలంగా ఓటు వేయించుకునేందుకు ఇరుపార్టీ నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు అయిన వెంటనే మండలంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. మండలంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండలాన్ని బీఆర్ఎస్ కంచుకోటగా ఏర్పాటు చేశారు.. ఆయన ఓటమి అనంతరం నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీని వీడి ఇతర పార్టీలకు వెళ్లేందుకు ఇప్పటికే అగ్రనేతలను కలిసినట్లు సమాచారం . మరోవైపు కాంగ్రెస్ , బీజేపీ పార్టీ నాయకులు పార్టీలోకి చేర్చుకొని పార్లమెంట్ ఎన్నికల్లో తమ తమ అభ్యర్థులను గెలిపించేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ప్రభావంతో గెలుపోటములు ఎవరిని వరిస్తాయో ఓటర్ల చేతుల్లోనే ఉందని పలువురు పేర్కొంటున్నారు.

రికార్డులు భద్రపరచడమే తమ బాధ్యత

- నాయబ్ తహసీల్దార్ లిఖిత రెడ్డి



బాలానగర్ : రికార్డులు భద్రపరచడమే తమ బాధ్యత అని నాయబ్ తహసీల్దార్ లిఖిత రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం వార్త ప్రచురిం చడంతో నాయబ్ తహసీల్దార్ లిఖితారెడ్డి రికార్డు గదికి తాళం వేసుకున్నారు. ప్రైవేట్ వ్యక్తులకు రికార్డులు చూపించరాదని, అవసరమున్న పత్రాలను జిరాక్స్ రూపంలో వారికి అందిస్తామని శుక్రవారం నవ తెలంగాణతో లిఖితారెడ్డి అన్నారు. గతంలో నుంచి ప్రైవేట్ వ్యక్తులు రికార్డులు రూమ్‌లో పనిచేస్తున్నారని వాటిని భద్రపరచడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మండలంలో 37 గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఆ గ్రామాలకు సంబంధించిన భూపత్రాలను భద్రపరుస్తామని, త్వరలోనే అసిస్టెంట్లకు అప్పజెప్తున్నట్లు తెలిపారు. ఆయాగ్రామానికి సంబంధించిన పత్రం వారికి తెలుసునని కొత్తవారికి తెలియదని, ప్రభుత్వ ఉద్యోగులను ఏర్పాటు సమకూర్చేందుకు జిల్లా ఉన్నతాధికారులతో సమాచారం అందిస్తామని పేర్కొన్నారు.

ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యం

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
బూర్గుల రామకృష్ణారావు తర్వాత మన ప్రాంత అభ్యర్థి ముఖ్యమంత్రి కావడం ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ మెంబర్ , కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలసి జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో, బాయిస్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ సందర్భంగా మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి పలువురు వాకర్స్‌తో మాట్లాడారు. కలివిడిగా మైదానంలో తిరిగి పలు అంశాలపై వాకర్స్‌తో ముచ్చటించారు.ఇండోర్ స్టేడియంలో కాసేపు క్రీడా కారులతో కలిసి ఎంపీ , ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఎంపీ స్థానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంచార్జిగా కొనసాగుతున్నారని, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ను అన్నివిధాలా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆయనకు ఉందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేసుకునేందుకు ఇంతకుమించిన అవకాశం మనకు రాదని ఆయన స్పష్టం చేశారు. 1952 లో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో మన మహబూబ్ నగర్ కు 100 టీఎంసీల నీటి ప్రాజెక్టుల కోసం అనుమతులు మంజూరు చేసిన, తదనంతరం 1956 లో తెలంగాణ రాష్ట్రం లో ఆంధ్ర రాష్ట్రం కలిసిన తరువాత తెలంగాణా రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, వళ్లీ ఒకసారి మనం ఆదమరిచి ఓటు కాంగ్రెస్ పార్టీ కి కాకుండా ఏ ఇతర పార్టీలకు వేసిన మన భవిష్యత్‌ను మన పిల్లల జీవితాలను నష్టం చేసినవారమవుతామని అన్నారు. అలా చేస్తే రాబోయే తరం మనలను క్షమించదని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి రూ. 3000 కోట్లతో ఇంజినీరింగ్ కళాశాల, మెడికల్ కళాశాల , అగ్రికల్చర్ కళాశాల తో పాటు గా ఎన్నో ఏండ్ల కలను నిజం చేయడానికి 3000 కోట్ల రూపాయల తో కొడంగల్ - నారాయణ పేట ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారన్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అలాగే ఎన్నో గ్రామాలకు తాగు నీరు అందుతుందన్నారు. అంతే కాదు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ కి 100 కోట్ల నిధులు తేవడం, ఇంజనీరింగ్ కళాశాల , లా కళాశాల ఏర్పాటుకు సంబంధించి మౌళిక ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అనుమతి ఇచ్చారని, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే ఈ అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయని చెప్పారు. మనం ఓటు ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇచ్చి, అండగా నిలవాలనీ, ఇంకా అధిక మొత్తంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకొని అధునాతన మహబూబ్ నగర్ ను తయారు చేసుకుందాం అని ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ ఓటర్లు మేదావులు, అందరూ కూడా విజ్ఞత తోటి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని, ఒకవేళ తప్పుడు నిర్ణయం తీసుకుంటే నష్టపోయేది మహబూబ్ నగర్ ప్రజలు, ఆగిపోయేది మహబూబ్ నగర్ అభివృద్ధి కాబట్టి ఎలాంటి తప్పు చేయకుండా మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మహబూబ్‌నగర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎన్ పీ వెంకటేష్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, సీజె బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఫయాజ్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకనంలో సమయపాలన తప్పనిసరి

- క్యాంపు అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు సమయ పాలన పాటించాలని క్యాంప్ అధికారి , జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. శుక్రవారం బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో మూడవ స్పెల్ ప్రారంభమైందని, కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టుల ప్రారంభం సందర్భంగా ఎగ్జామినర్లకు, స్క్రూటినైజర్లకు సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు అతి జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఐదు జిల్లాల ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు ఈ మూల్యాంకనంలో పాల్గొన్నారు. మూడవ స్పెల్ మూల్యాంకన సిబ్బంది నియామకంతో పాటు క్యాంపు ఏర్పాట్లలో భాగంగా నీరు, ఫ్యాన్లు, డ్యుయల్ డెస్కులు, వాష్ రూంలు, క్యాంటీన్ తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ-తమ సెల్ ఫోన్లను చీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని, మూల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. మూల్యాంకనంలో మార్కుల నమోదు, టోటలింగ్, బబ్లింగ్ తదితర అంశాల్లో చీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కాళా శాలలకు నోటీస్ లు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్ రావు, ప్రిన్సిపాళ్లు భగవంత చారి, ఉమా మహేశ్వర్, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శవాన్ని అప్పగించాలని..
ప్రభుత్వ సలహాదారుడికి వినతి

బాలానగర్ : మహబూబ్‌నగర్ జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండలంలోని మల్లెపల్లి గ్రామనివాసి జ్ఞానాచంద్ గత మూడు రోజుల కిందట చైనాలో గుండెపోటుతో మృతి చెందాడని, ఆయన మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకురావలసిందిగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారుడు వేం.నరేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానచంధ్(55) జీవన ఉపాధి కోసం గత కొంతకాలంగా చైనాలో నివసిస్తున్నాడని,ఈ నెల 16న అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఆయన మృతుదేహాన్ని చైనా అధికారులు అక్కడే అంత్యక్రియలు చేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి చైనాలో ఉన్న మృతదేహాన్ని ఆయన స్వగ్రామానికి పంపించాలని శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారుడు వేం. నరేందర్ కలిసి వినతి పత్రం అందజేశారు. మృతదేహాన్ని స్వగ్రామానికి పంపించాల్సిందిగా కోరారు.

ఓటింగ్‌శాతం పెంచేందుకు కృషి చేయాలి

- జిల్లా నోడల్ అధికారి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ నగరంలోని రామాలయం, టీచర్స్ కాలనీలో స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాల్లో భాగంగా ఓటరు చైతన్య ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ.నవీన్ , జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి డా శ్రీధర్ తెలంగాణా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా "బూత్ అవేర్నెస్ గ్రూప్" ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఘన్సీరామ్, డిప్యూటీ తహసీల్దార్ సునీల్ కుమార్, డీ.టీ దేవేం దర్, ఆర్. ఐలు నర్సింగ్, సుదర్శన్, సూపర్ వైజర్ సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు పలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్య పరచడానికి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ.. ఓటర్లలో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్ర మాలు రూపొందించిందని అన్నారు. 18 సంవత్స రాలు నిండిన ప్రతీ ఒక్కరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని అన్నారు. ర్యాలీలో భాగంగా అందరికీ వినిపించేలా పలు నినాదాలు చేశారు. ఓటు హక్కు...ప్రజల హక్కు, నిర్భయంగా ఓటేద్దాం..ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం,ఓటేసే బాధ్యత.. మనందరి బాధ్యత,ఓటరు చైతన్యం.. ప్రజా స్వామ్య ప్రభంజనం వంటి నినాదాలతో హోరె త్తించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది,పర్యవేక్షక బృందం తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

రంజాన్ మాసంలో ముస్లింలు 40 రోజులపాటు ఉపవాసాలు చేస్తారు. అందులో భాగంగా శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కమాన్ చౌరస్తాలో గల జామ మజీద్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. వారితోపాటు ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్పాహారాన్ని స్వీకరించి అందరిని ఆప్యాయంగా పలకరించి ఎటువంటి సమయంలోనైనా నేను మీకు తోడుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్ బ్రహ్మం, లక్ష్మీ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లురవికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి రూరల్

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసేందుకు మల్లు రవి పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయడంతో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హైదరాబాద్‌లోని మల్లురవి నివాసంలో ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు నాగర్‌కర్నూల్ నుండి పోటీ చేస్తున్న మీరు ఈ పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ కి బహుమతిగా ఇచ్చేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వినతి



నవతెలంగాణ-వనపర్తి

ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, ఏజెన్సీ కాంట్రాక్టర్ బాధ్యతారాహిత్యం వల్ల ఆగస్టు, 2022 నెల పెండింగ్ జీతం అందక ఆస్పత్రి కాంట్రాక్ట్ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలంగాణ హెల్త్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. శుక్రవారం వనపర్తి ఏరియా ఆస్పత్రి ఆవరణలో కార్మికులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 2022 నెల జీతం ఒక్కొక్కరికి రూ.8,400 వంతున 45 మంది కార్మికులకు జీతం ఇవ్వాల్సి ఉందన్నారు. ఏళ్లుగా జీతం ఇవ్వాలని అడుగుతున్న ఎవరూ పట్టించుకోవటం లేదన్నారు. పెండింగ్ జీతం ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను అడిగితే, 2017 ఆగస్టు నెలలో ఏరియా ఆస్పత్రి, వైద్య విధాన పరిషత్ నుంచి డీఎంఈ(డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) కిందికి మారిందని, అప్పుడు ఆ నెల జీతం తనకు ప్రభుత్వం ఇవ్వలేదంటున్నారని తెలిపారు. సూపరింటెండెంట్‌ను అడిగితే జీతం ఎప్పుడో కాంట్రాక్టర్‌కు ఇచ్చామని ఆయనను అడగండని తప్పించుకుంటున్నారని తెలిపారు. ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టుకుంటూ జీతం ఇవ్వకుండా వేధించటం సరికాదన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అప్పటి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఇంతవరకు నెరవేరలేదన్నారు.

కలెక్టర్ వెంటనే చర్య తీసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. నిర్లక్ష్యం చేస్తే జీతం సమస్య పరిష్కరించే దాకా సమ్మె చేస్తామని హెచ్చరించారు.

ఏరియా ఆస్పత్రి హెల్త్ కాంట్రాక్టర్ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు నరసింహ, కళావతి, శకుంతల, ప్రమీలమ్మ, భాగ్యమ్మ రాజశేఖర్, బాలరాజ్, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

23న భగత్ సింగ్ వర్ధంతి



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంను ఉద్దేశించి డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాఘవేంద్ర, డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు బి.వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ఎస్.అజయ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, డీవైఎఫ్ఐ మండల నాయకులు ప్రతుష్‌లు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఉరి కంభంను ముద్దాడిన భగత్ సింగ్ ఓ విప్లవ కెరటమన్నారు. 23న అమరచింత మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహం నుంచి ప్రదర్శన ప్రారంభమై అనంతరం బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సభ ఉంటుందని ఈ సభకు ముఖ్య అతిథులుగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జాన్‌వెస్లీ హాజరవుతున్నారన్నారు. మండలంలోని వివిధ గ్రామాలు, పట్టణంలోని యువత భగత్ సింగ్ వర్ధంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, వెంకటేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన టైలర్ మక్బుల్ అనారోగ్యంతో బాధపడుతూ గద్వాల పట్టణంలోని స్రవంతి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం అజ్జకోలు మాజీ సర్పంచ్ వాకిట సత్యం నాయకులతో కలిసి మక్బుల్‌ని పరామర్శించారు. ఈ సందర్భంగా చికిత్స వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యానిచ్చారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, పరుషరామ్ రెడ్డి, గుగ్గిళ్ల కృష్ణయ్య ఉన్నారు.

ఉపాధి పనుల కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ - వనపర్తి

జనవరి 21 నుంచి మార్చి 21వ తేదీ వరకు జరిగిన ఉపాధి పనుల కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద వనపర్తి జిల్లాలోని 14 మండలాల్లో 225 గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. ఈ ఉపాధి పనులకు వెళుతున్న ప్రజల కూలి జనవరి 21వ తేదీ నుంచి మార్చి 21వ తేదీ వరకు అనగా రెండు నెలల నుంచి చేసినా కూలీ బకాయి డబ్బులను కేంద్ర ప్రభుత్వం వారి అకౌంట్‌లో జమ చేయడం లేదు. వచ్చే నెలలో ఉగాది పండుగకు కూడా డబ్బులు ఇవ్వకుండా పస్తులు పెట్టే విధంగా ఉంది. చట్టం ప్రకారంగా 15రోజులకు ఒక మారు తప్పనిసరిగా పని చేసిన కూలీలకు డబ్బులు ఇవ్వాలి. కాబట్టి ఇప్పటికైనా తక్షణమే కూలీ డబ్బులు చెల్లించాలి. లేనియెడల వ్యవసాయ కూలీలను జిల్లా వ్యాప్తంగా సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాం. ఈ సంవత్సరము వర్షాలు అంతంత మాత్రమే ఉండడం మూలంగా వ్యవసాయంలో పనులు లేనందువలన ప్రత్యేకంగా అయినా ప్రతి వ్యవసాయ కూలీకి వచ్చే ఏప్రిల్ నెల నుంచి ఈ వేసవిలో 100 రోజుల పనులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగిన మూలంగా ఉపాధిలో రోజు కూలి 600 రూపాయలకు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు గత ఎనిమిది వారాల నుంచి పే స్లిప్పులు జిల్లా వ్యాప్తంగా ఇవ్వడం లేదు. చాలా గ్రామాలలో పనుల దగ్గర మంచినీటి సౌకర్యం గాని నీడ సౌకర్యం అని పెట్టడం లేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో లేవు. ఉపాధి కూలీలకు పనిముట్లకు రోజుకు ప్రతి పని ముట్టుకు పది రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఉపాధి పని పగడ్బందీగా జరగాలన్నా, కేటాయించిన 272 రూపాయలు సక్రమంగా కూలీలకు రావాలన్నా ప్రతి గ్రామానికి ఒక్కరిని టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలి. వివిధ డిమాండ్లతో వనపర్తి జిల్లా ఏపీడి నాగేంద్రంకు వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారు ఎం.ఆంజనేయులు(తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వనపర్తి) గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ బి.బాబు నాయుడు, ముంత బజారు, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ- మదనాపురం

కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని బీజేవైఎం యువజన నాయకులు బిట్ల రాజశేఖర్ యాదవ్ అన్నారు. మదనాపురం మండలంలోని నర్సింగపురం గ్రామంలో పథకాల వివరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలన్నింటిని కూడా ప్రతి ఇంటికి చేరే విధంగా ఆయుష్మాన్ భారత్, ఉజ్వల పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మానిది, సురక్ష బీమా యోజన, ఈ మధ్యకాలంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనలాంటి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ఏదైతే ఉందో గ్రామీణ ప్రాంతాలకు వర్తించే విధంగా పనిచేయాలని చెప్పి గుర్తు చేశారు. కార్యక్రమంలో కావలి కురుమూర్తి, శరత్, మధు, ఆంజనేయులు, దేవేందర్, మహేష్, తిరుపతి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే పాటిద్దాం

- మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారిద్దాం
- జిల్లా ఇంఛార్జి మలేరియా నివారణ అధికారి జీ. శ్రీనివాస్



నవతెలంగాణ - పెబ్బేరు

ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం చేపట్టాలని జిల్లా ఇన్చార్జి మలేరియా నివారణ అధికారి శ్రీనివాస్‌జి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలం పరిధిలోని యపార్ల గ్రామంలో అంటి లార్వా టీమ్ సభ్యులతో గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి ముందర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైర్లు, సిమెంట్ ట్యాంకులు, డ్రమ్ములలో, ఎయిర్ కూలర్‌లో నీళ్ల ఎక్కువ రోజులు నిలువకుండా ఉండకూడదన్నారు. ఎందుకంటే వాటిలో దోమలు వాలి వాటిలో గుడ్లు పెట్టి, అలా పెట్టిన గుడ్లు దోమలుగా తయారై మనకు పగలు, రాత్రి వేలలో కుట్టే అవకాశం ఉంది. అలా కుట్టినచో మనకు మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులు వస్తాయని ప్రతిరోజు సాయంకాలం సమయంలో వేపాకు పొగ, రాత్రిపూట దోమతెరలు వాడి దోమల బారి నుండి రక్షించుకోవాలని గ్రామ ప్రజలకు జిల్లా ఇన్‌ఛార్జీ మలేరియా అధికారి శ్రీనివాస్ జీ తెలిపారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి శివారెడ్డి, హెల్త్ అసిస్టెంట్‌లు గంధము రాజు, శ్రీనివాసులు, ఏఎన్ఎం సరోజమ్మ, ఆశ కార్యకర్తలు సుమిత్ర, శాంతా కుమారి, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలపై పోరాడుదాం: సిపిఐ



నవతెలంగాణ-ఆత్మకూరు

బీడీ కార్మికుల డిమాండ్లు నెరవేరే దాకా పోరాటం చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి, బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర నేత విజయ రాములు పిలుపునిచ్చారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలో బీడీ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. బీడీ కంపెనీల యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు ఇచ్చారు. అనంతరం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష మాట్లాడారు. వెయ్యి బీడీలకు కూలి రూ.350 ఇవ్వాలన్నారు. కార్మికులకు పీఎఫ్, గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. బీడీల తయారీకి నాణ్యమైన ఆకు, పొగాకును చేయాలన్నారు. బీడీలు తగ్గాయని జరిమానా విధించడం మానాల న్నారు. సీపీఐ, ఏఐటీయూసీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు శ్యాంసుందర్, మోష, రాబర్ట్, శ్రీహరి, అబ్రహం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

జల సంరక్షణ సమిష్టి బాధ్యత!

- డాక్టర్ పి.యుగెందర్ రెడ్డి



నవ తెలంగాణ-వనపర్తి

భూగర్భ జలాల పరిరక్షణ ప్రజలందరి సమిష్టి బాధ్యత అని, అందుకు ప్రతిఒక్కరూ కృషీ చేయాలని వనపర్తి జిల్లా హైడ్రో జియాలజిస్ట్ డాక్టర్ పి.యుగెందర్ రెడ్డి తెలిపారు.

మార్చి 22 ప్రపంచ జల దినోత్సవం సందర్భం గా వనపర్తి జిల్లా మహిళా డిగ్రీ కళాశాల, బోటని శాఖ ఆధ్వర్యంలో "భూగర్భ జలం-నిర్వహణ" అనే అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

భూగర్భ జల పరిరక్షణ ప్రజలం దరి తక్షణ కర్తవ్యం అని తెలిపారు. నీటి పొదుపు, సంరక్షణ, నీటి లెక్కింపు, ఇంకుడు గుంతల ఏర్పాటు, ఆరుతడి పంటల సాగు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, డాక్టర్ వెంకట ప్రసాద్, గోవర్ధన్, స్వాతి, ఆంజనేయులు, శివ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులను కలిగించొద్దు

- కార్యదర్శులకు డీపీఓ అవగాహన...
- హాజరైన ఎంపీడీఓ, అధికారులు



నవతెలంగాణ - మదనాపురం

గ్రామాలలోని ప్రజలకు ఇబ్బందులను కలిగించకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేటట్లు చూడాలని వనపర్తి జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి తెలిపారు. కొత్తకోట మండల కేంద్రంలో శుక్రవారం ఆయా శాఖల అధికారులతో కలిసి కొత్తకోట, మదనాపురం మండలాలలోని గ్రామాల పంచాయ తీ కార్యదర్శులకు పలు అంశాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ట్యాక్స్ కలెక్షన్స్, ఆన్‌లైన్ నమోదు వివరాలను సక్రమంగా చేయాలన్నారు. ముఖ్యంగా శానిటేషన్ ప్రక్రియ సరిగ్గా ఉండేటట్లు చూస్తూ అన్ని వసతులపై పరిశీలించాలన్నారు. ప్రజల నుండి పిర్యాదు లు రాకుండా వారికి అందుబాటులో ఉంటూ గ్రామాల పరిశుభ్రతకు పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నమ్మ, మండల పంచాయతీ అధికారిని పుష్ప, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ నిర్వీర్యం అవుతుంది



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లంపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీల సమస్యలను జిల్లా వ్యవసాయ సంఘం అధ్యక్షులు ఎస్.రాజు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయిస్తూ ఈ చట్టాన్ని ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. మండలంలోని ఉపాధి కూలీలకు ఒక జాబు కార్డులో ఉన్న కుటుంబానికి వంద రోజులు పని చేస్తున్నారని, ఈ పద్ధతిలో కూలి కుటుంబాలు చాలా నష్టపోతున్నాయని, ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని, రెండు వందల రోజుల పని కల్పించాలన్నారు.

రోజుకు 800 కూలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోట్లంపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

పోషణ పక్వాడ



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలు రెండు, ఐదు నెంబర్ కేంద్రాలలో శుక్రవారం పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారిని లక్ష్మీబాయి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సెక్టర్‌లోని గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న చేయించారు. అలాగే ఇటి కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు సీడీపీఓ భారతి, సూపర్వైజర్లు శ్రీలత, నర్మదా, సబిత, ఏఎన్ఎం నాగలక్ష్మి ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, సంధ్యారాణి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు మండ్ల మనివర్ధన్, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, ఆంజనేయులు గ్రామ ముఖ్య నాయకులు, యువకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి స్వగ్రామం దమగ్నపూర్‌లోని ఆయన నివాసంలో చేరినట్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకుంట శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాసనసభ్యులు జీఎంఆర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారన్నారు. నూతనంగా చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కొందరి తీరు నచ్చకపోవడమే కాకుండా అందులో ఇమడలేక కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్, మాజీ డైరెక్టర్ నాగరాజు, సీనియర్ నాయకులు చెట్ల సాయిలు, రాజవర్ధన్ రెడ్డి, నజీర్, అరుణ్ కుమార్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

వంద రోజులు పని కల్పించాలి

నవ తెలంగాణ - చిన్నంబావి

మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు దగడపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రాముడు ఉపాధి పని ప్రదేశం సందర్శించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం, రైతుల పొలాలలో పనులు లేనందున ప్రత్యేకంగా ప్రతి కూలీ మనిషికీ 100 రోజుల పని రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలన్నారు. ఇప్పటికే పని చేసిన ఆరు వారాల కూలీ డబ్బులు చెల్లించాలని, పే స్లిప్‌లు ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో మంచినీరు, టెంటు, ఓఆర్ఎస్ (ప్యాకెట్లు) ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా రూ.5లక్షలు కల్పిం చాలని ప్రతి గ్రామానికి ఒక్క టీఏను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్లే కార్డులతో ఆందోళన చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | మార్చి 23, 2024 | www.navatelangana.com



ఉపాధి పనులు, నర్సరీని పరిశీలన

నవతెలంగాణ - ఉప్పునుంతల

మండల పరిధిలోని మామిళ్ళపల్లి, దాసర్లపల్లి గ్రామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ రావు శుక్రవారం సందర్శించారు. మామిళ్ళపల్లిలో శివ రైతు పొలంలో ల్యాండ్ లెవెలింగ్ పనులు సందర్శించి, గ్రామ పంచాయతీ కార్యదర్శికి వర్క్ సైట్‌లో కల్పించాల్సిన తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. కూలీలను వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పనులు ఉదయం 7గంటలకు ప్రారంభించి, మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనులు చేయాలని కూలీలతో మాట్లాడుతూ సూచించారు. దాసర్లపల్లిలో నర్సరీని సందర్శించిన అధికారితో పాటు పంచాయతీ కార్యదర్శులు పవన్, ప్రదీప్ రెడ్డి, సాంకేతిక సహాయకులు ఉమాపతి, మల్లేష్ పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్



నవతెలంగాణ -బిజినేపల్లి

మండలంలోని వ్యవసాయ కళాశాల, పాలెం గంగారంలో వారం రోజుల పాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శుక్రవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఏఎస్పీ సిహెచ్.రామేశ్వర్, బిజినేపల్లి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి ఏఓ నీతి రెడ్డి, ఏఈఓ ఫరీద్ పాష ముఖ్య అతిథులుగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టరు బి.పుష్పావతి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్. ఈ.సత్యనారాయణ, కె.సాధన గంగారం దత్తత గ్రామం కన్వీయర్ డా.చరణ్ తేజ, గంగారం రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు భవిష్యత్ సమాజహితం కోసం ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొన్నందుకు వారిని ప్రోత్సహించారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, ఉపయోగపడే మోడల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శన నిర్వహించారు.

రాజ్యాంగ వ్యతిరేక బీజేపీని ఓడించాలి

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్

నవతెలంగాణ- కోడేరు

రాజ్యాంగ వ్యతిరేక బీజేపీనీ ఓడించాలని కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ కిరణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నేడు జరుగుతున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే పట్టం కట్టి మతతత్వ బీజేపీనీ ఓడించాలని కోరారు. పదేళ్లుగా పాలిస్తున్న బీజేపీ మతకల్లోలాను సృష్టించడమే గాక రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మేల్కొని బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీనీ ఈ ఎంపీ ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి సోనియమ్మకు కానుకగా ఇవ్వాలన్నారు.

గుండాల ముఖ ద్వారానికి భూమి పూజ



నవ తెలంగాణ- వెల్దండ

మండలంలోని గుండాలలో నెలకొన్న శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వారం నిర్మాణానికి బొల్లంపల్లి గ్రామానికి చెందిన చిల్వేరు రామస్వామి శుక్రవారం భూమిపూజ చేశారు. శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారి నుండి గుండాల రోడ్డు మార్గంలో ఆలయ ముఖ ద్వారానికి రామస్వామి కుటుంబ సభ్యులతో కలసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ముఖద్వార నిర్మాణానికి ముందుకు వచ్చిన రామస్వామి గౌడ్ అలివేలు కుటుంబ సభ్యులను గ్రామస్థులు నాయకులు అభినందించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వెంకటష్, పూజశ్రీ, వెంకటయ్య, విమల, వెంకటయ్య పద్మ, నీల, సత్య నారాయణ, విజయలక్ష్మి, సురకారం, హరిధిప్, లక్ష్మి మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, పుట్ట రామ్ రెడ్డి, పర్వత్ రెడ్డి, యెన్నం విజేందర్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, మధుసూదన్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, శేఖర్ ముదిరాజ్, నిరంజన్, ఎర్ర శ్రీను, అరుణ్ నాయక్, ముదిగొండ రమేష్, విష్ణు, బాల్‌రాజ్, తిరుపతి రెడ్డి, ప్రసాద్, భరత్, అర్చకులు బాలస్వామి శర్మ, కృష్ణయ్య శర్మ, పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రమాదవశత్తు వేల విలువచేసే పశుగ్రాసం దగ్ధమైన సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని గుండ్లగుంటపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని గుండ్లకుంటపల్లి గ్రామానికి చెందిన మొండేళ్ల రాఘవులు అనే రైతుకు చెందిన 150 గడ్డి (పశుగ్రాసం) కట్టలు గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్గికి ఆహుతి కావడంతో తనకున్న పాడియావులు, కాడెద్దు మేత లేక ఇబ్బంది పడాల్సి వస్తుందని బాధిత రైతు లబోదిబోమని విలపించాడు. అగ్ని ప్రమాదంలో తన గడ్డివాము దగ్ధం కావడం వల్ల తనకు దిక్కుతోచడం లేదని వాపోయాడు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడంతో సమస్య అంతటితో తీరిపోయిందని బాధ్యత రైతు పేర్కొన్నాడు. తాను నిరుపేద కుటుంబానికి చెందిన రైతునని తనకున్న పెద్ద గడ్డివాము పూర్తిగా దగ్ధం కావడంతో పశువుల మేతకు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని.. తన బాధను గుర్తించి ప్రభుత్వం మరియు దాతలు ముందుకు వచ్చి తనకు సహాయ సహకారాలు అందించాలని బాదిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నగరి ప్రీతంను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వెల్దండ మండల కాంగ్రెస్ నాయకులు గుద్దటి నారాయణ కలిశారు. ఈ సందర్భంగా ప్రితంకు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎస్సీ సామాజిక వర్గం యువకుల స్థితిగతులను, వారి ఆకాంక్షలను వివరించి వారికీ అండగా ఉండాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.



డ్యూటీ చేసే ప్రతి ఉద్యోగి మజ్జిగ తీసుకోవాలి : డిపో మేనేజర్



కందనూలు : టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనర్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ డిపోలో, బస్టాండ్‌లో మజ్జిగ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ టి.దేవరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం వచ్చినందున డ్యూటీ చేసే ప్రతి ఉద్యోగి మజ్జిగ తీసుకోవాలన్నారు. వేసవికాలం ఉన్నందున డ్రైవరు, కండక్టర్లు, మెకానికులు అలసిపోతారు. కనుక ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ తప్పకుండా తీసుకోవాలన్నారు. వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురయ్యే అవకాశముందన్నారు. కాబట్టి డిపోలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఈ అవకాశాన్ని వాడుకోవాలన్నారు. అదే విధంగా వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎండి ప్రవేశపెట్టిన మజ్జిగ కార్యక్రమం ఉద్యోగస్తులకు ఉపయోగపడుతుందన్నారు. ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బాల సరస్వతి, టీఐ.త్రిబాల్ రెడ్డి, ఏడీసీలు పరుశురాం, యాదయ్య, సెక్యూరిటీ హెడ్ గార్డ్ రామకృష్ణ, విఎస్.నారాయణ, శ్యాంసుందర్ రెడ్డి, మహాలింగం, రామన్ గౌడ్, బలరాం, బాలరాజ్, ప్రవీణ్, మల్లేష్, అశోక్, సెక్యూరిటీ గార్డు నరేందర్, పాలాది సాయిబాబా, అనిత, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శీనివాస్



నవ తెలంగాణ- కందనూలు

కొల్లాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్లు భారతి, సుగుణలను అక్రమంగా విధుల నుండి తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా పీడీ కార్యాలయంలోని సూపరిండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్ అధికారుల ఆదేశాల మేరకు ఇప్పటి వరకు అన్ని పనులు తప్పకుండా నిర్వహిస్తున్నప్పటికీ జీవో 14 ఆధారం చేసుకుని వెంటవెంటనే మూడు మెమోలు ఇచ్చి వీరి పని సక్రమంగా లేదని చెబుతూ ఎటువంటి ఆధారం లేకుండా అక్రమంగా తొలగించారన్నారు. ఎటువంటి విచారణ లేకుండా రాజకీయ కక్షలతో వీళ్లను తొలగించడం దుర్మార్గమన్నారు. రాజకీయ నాయకులు వారు తమ రాజకీయాలను చూసుకోవాలి తప్ప ఇటువంటి చిన్న ఉద్యోగులపై కక్షలు పెంచుకొని ఉద్యోగాల నుండి సస్పెండ్ చేయించడం దుర్మార్గమన్నారు. కొల్లాపూర్ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కృష్ణారావు జోక్యం చేసుకొని వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకుల వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు, కోశాధికారి అశోక్, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్
- విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి
- నూతన పోలీస్ స్టేషన్ భవన స్థల పరిశీలన



నవతెలంగాణ - ఊరుకొండ

పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఊరుకొండ–ముచ్చర్లపల్లి గ్రామాల మధ్య స్థానిక ఎస్సై వీరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా తనిఖీ కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గల అంతర్ జిల్లా తనిఖీ కేంద్రం, పోలీస్ స్టేషన్లోని రికార్డులను ఎస్పీ పరిశీలించారు. అనంతరం నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎస్పీ భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎస్పీ వెంట కల్వకుర్తి సీఐ నాగార్జున, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.





వాహన తనిఖీలు పకడ్బందీగా చేపటాలి : ఎస్పీ

వెల్దండ : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ అన్నారు. శుక్రవారం మండలం కొట్ర గేట్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసుల తనిఖీలకు వాహనదారులు సహకరించాలని సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో వెల్దండ, ఉర్కొండ, చారగొండ, బిజినపల్లి మండలం, మంగనూరు, పెంట్లవెల్లిల వద్ద అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌లు, 9 స్టాటిస్టిక్స్ టీంలు, 9 ఫ్లయింగ్ స్కార్డ్ బృందాలు, అచ్చంపేట–మున్ననూరు వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో కొంత నగదు, మద్యం సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. రూ.50వేలపైన నగదు తీసుకెళ్ళేవారు తప్పనిసరిగా ఆ నగదుకు సంబంధించిన పత్రాలను వెంట తీసుకెళ్లాలని, లేనిపక్షంలో ఆ నగదును పోలీసులు జప్తు చేస్తారని హెచ్చరించారు. త్వరలో కేంద్ర బలగాలతో తనిఖీలు మరింత పటిష్టం చేస్తామన్నారు. ఈ తనిఖీలలో వెల్దండ ఎస్సై రవి, సిబ్బంది కౌసల్య, తదితరులు ఉన్నారు.



షీ-టీమ్ రెస్పాండెంట్స్‌కు ఆన్‌లైన్ కౌన్సిలింగ్

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ స్టేట్ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో మనోజాగృతి సంస్థ గీతాచల్ల బృందంతో కలిపి రాష్ట్రంలోని షీ-టీమ్ రెస్పాండెంట్స్‌కు ఆన్‌లైన్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిలింగ్‌లో షీ-టీమ్ రెస్పాండెంట్స్ 25 మందిని కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వారిలో మంచి ప్రవర్తన తెప్పించి మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేటట్లు కౌన్సిలింగ్ ఇచ్చారు. అదేవిధంగా జిల్లాలో షీ-టీమ్స్, పోలీసు అధికారులు మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామన్నారు. విద్యార్థులు సమస్యలు ఉంటే మానసిక ధైర్యం కలిగి ఉండాలన్నారు. అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉన్నదనీ గుర్తు చేశారు. ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేగానీ, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు ఇవ్వొద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వారికి ఆకర్షితులు కావద్దన్నారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై షీ-టీమ్ నెంబర్ 8712657676 లేదా 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో షీ-టీమ్ ఇంచార్జి విజయలక్ష్మి, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ వెంకటయ్య, పద్మ, కానిస్టేబుల్ వెంకట్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు



నవతెలంగాణ- కందనూలు

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ నల్లవెల్లి, ఉయ్యాలవాడలోనీ వృద్ధులకు సంచార వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ నల్లవెల్లి, ఉయ్యాలవాడలోనీ వృద్ధులకు వైద్య శిభిరం నిర్వహించిన వైద్య శిబిరాలలో 60 ఏళ్లకు పైబడిన 126 మంది వృద్ధులకు వైద్య సేవలు అందించామన్నారు. కార్యక్రమంలో వృద్ధులకు మధుమేహం, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు, మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులతో పాటు ఆరోగ్య పరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను తెలిపారు. ఈ క్యాంపులో జిల్లా యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, పర్యవేక్షణాధికారి కేశవులు, వినోద్, ఏఎన్ఎమ్ జ్యోతి, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రైతు బంధు, రైతు రుణమాఫీ ఏమైంది..? : మాజీ ఎంపీపీ



నవ తెలంగాణ- వెల్దండ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతుబంధు హామీ, రూ.2లక్షల రుణమాఫీ ఏమైందని మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలులో ప్రభుత్వం వెనకడుగు వేసిందన్నారు. నేటికీ 4ఎకరాల రైతులకు సైతం రైతుబంధు నేటికీ అందలేదన్నారు. అలాగే రైతు రుణమాఫీనీ ప్రభుత్వం మరిచిందని ఆయన ఆరోపించారు. అలాగే గృహలక్ష్మి, గృహజ్యోతి తదితర కార్యక్రమాలను అమలు చేయలేని పరిస్థితుల్లో నేటి ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే రైతులు బ్యాంకుల దగ్గరికి వెళ్లి రూ.2లక్షల రుణమాఫీ డబ్బులను తీసుకోవాలని, కరెంటు బిల్లు చెల్లించవద్దని తదితర విషయాలను ఎన్నికల ప్రచారంలో పదేపదే చెప్పి ఓట్లు దండుకున్నారన్నారు. ఎన్నికలలో గెలుపొందాక వాటిని పట్టించుకునే పాపాన పోలేదని విమర్శించారు. అదేవిధంగా అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన రైతుబంధు పథకానికి తూట్లు పొడిచాడని, ఇందిరమ్మ రాజ్యం అంటే రైతులను నట్టేట ముంచడమేనా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలోని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు కొనసాగించాడని రేవంత్ రెడ్డి పదవిని చేపట్టాక కనీసం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయాడని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, సింగిల్ విండో డైరెక్టర్ ముక్కాల శేఖర్ ముదిరాజ్, చల్లా మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్, ఈడుదులపల్లి శ్రీనివాస్, జంగయ్య, బైరాపూర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా అనిల్ రెడ్డి

- కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలందరికీ జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలబడుతున్నాడని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు.

శుక్రవారం ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామానికి చెందిన సాకలి పెద్ద సాయిలు(55) అనారోగ్యంతో మృతి చెందారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తిరుమని రవీందర్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.55వేలు, తిరుమని రవీందర్ గౌడ్ రూ.2వేలు, నర్సిరెడ్డి రూ.2 వేలు, 50కేజీల బియ్యం బస్తా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి నియామకం పట్ల కృతజ్ఞతలు



నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ఏఐసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్లు రవిని నియమించడం పట్ల శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కో–ఆర్డినేటర్ దార భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ఏఐసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్లు రవిని నియమించడం పట్ల జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి నవతెలంగాణతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి తన వంతు సాయశక్తుల కృషి చేసిన డాక్టర్ మల్లు రవినీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా నియమించడం అభినందనీయమన్నారు. ఎంపీ అభ్యర్థి నియామకానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీర్ సైనికుల ఎంపికపై అవగాహన



నవతెలంగాణ- కందనూలు

యువత దేశానికి తరగని సంపద ఆ యువత దేశ రక్షణలో ఉండి కాపాడేందుకు ముందుకు రావాలని త్రివిధ దళాల ఒకటైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీరులు సైనికులు ఎంపికలో పాల్గొనాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ గోవిందరాజులు అన్నారు. వింగ్ కమాండర్ అను ప్రీతి మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీరులు సైనికులు 3 రౌండ్‌లో ఆన్లైన్ పరీక్ష, ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ పాల్గొని ఎన్సిసి సి సర్టిఫికేట్ ఉంటే ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. యువత వ్యసనాలకు బానిస కాకుండా దేశ రక్షణ కోసం భాగస్వాములు కావాలని జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పాండు సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కమసహజ, కమాండర్ సందీప్ కళాశాలసిబ్బంది పాల్గొన్నారు.



బాంబ్‌స్క్వాడ్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

నారాయణపేటటౌన్/ఊట్కూర్ : రంజాన్ మాసం సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు..





బాంబు స్కాడ్, డాగ్ స్క్వాడ్ పోలీసులు నారాయణపేట జిల్లా కేంద్రంలో, ఉట్కూరు టౌన్‌లో జన సామర్థ్యం గల ప్రదేశాలలో ప్రార్థన మందిరాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మక్తల్ : నారాయణ పేట జిల్లా మక్తల్ ఎమ్మెల్యే గారి నివాసంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ వంశీ చంద్ గారి ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గౌ॥శ్రీ వాకిటి శ్రీహరి గారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్ : జిల్లా పరిధిలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ ఎక్సైజ్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు.. ఎన్నికల విధులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలన్నారు. జిల్లా పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట జిల్లా పరిధిలో పక్కడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు అక్రమ మద్యం నివారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అక్రమంగా నిర్వహించే బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలను అరికట్టాలని, జిల్లా సరిహద్దు బార్డర్ చెక్ పోస్టు వద్ద పోలీసులతోపాటు, ఎక్సైజ్ పోలీసులను కూడా నియమించాలని సూచించారు. సరిహద్దు చెక్‌పోస్ట్ ల వద్ద అక్రమంగా తరలించే డబ్బు, మద్యం, గంజాయి, బంగారం ఇతర విలువైన వస్తువులు రవాణా జరుగకుండా పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేసి అధికారులు సమన్వయంతో పనిచేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో బెల్ట్ షాపుల పై, గుడుంబా, గంజాయి తదితర వాటి పై సంయుక్తంగా దాడులు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ సుధాకర్, పేట, కోస్గి ఎక్సైజ్ సీఐలు అశోక్ కుమార్, బాలకృష్ణ, ఎస్సై లు రమేష్, గురువయ్య, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ పరిశీలించారు. ఈ నెల 28న జరిగే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసేందుకుగాను అదనపు కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని అక్కడి గదులను, కార్యాలయ ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ బాక్సులను ఎక్కడ పెట్టాలి, వెయిటింగ్ రూమ్ ఎక్కడ ఉండాలి? పోలీసు బందోబస్తు ఎంత మేర అవసరం అనే అంశాలపై జెడ్పీ సీఈవో శైలజ, డీ.ఎస్.పీ నల్లపు లింగయ్య తో చర్చించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ఎంఈఓ, డీఈఓ, తహసీల్దార్, కార్మిక శాఖ కార్యాలయాలు ఉండటంతో ఆయా కార్యాలయాల చుట్టూ సైడ్ వాల్స్ ఏర్పాటు చేసి, ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ కేంద్రానికి ఓటర్లు వచ్చేందుకు ఒక దారిని, ఓటు వేసి తిరిగి వెళ్లేందుకు ఇంకో దారి వేర్వేరు గా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ%శీ% గదిలోనే బ్యాలెట్ బాక్స్ లను పెట్టాలని, ఆ గది చుట్టూ బయటి వైపున ఉన్న కిటికీలను మూసివేయాలని, అక్కడున్న బీరువాల చుట్టూ సైడ్ వాల్ కట్టాలన్నారు. వెయిటింగ్ గది వద్ద ఓటర్లకు మంచినీటి వసతిని ఏర్పాటు చేయాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట షామియానాలు వేయించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిసరాలలో 100 మీటర్ల వరకు 144 సెక్షన్‌ను అమలు చేయాలని డీ.ఎస్.పీకి సూచించారు. పోలింగ్ రోజున శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తును పటిష్టం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంబడి ఆర్డీఓ మధుసూదన్, నారాయణపేట తహసీల్దార్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

తాగునీటి వసతి కల్పించాలి : కూలీలు



క్రిష్ణా : తాగునీటి వసతి కల్పించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు. గ్రామంలో వలసల నివారణతో పాటు ప్రతి కూలీకి పని కల్పించాలన్న ఉద్దేశంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏటా ఒక గ్రామంలో లక్షల్లో చెల్లింపులు జరుగుతున్న కూలీల భద్రతపై అధికారులు చేతులెత్తేయడంతో అవస్థలు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కృష్ణ, గుడేబల్లూర్, ముడుమాల్, తంగడిగి, కున్సి, హిందూపూర్, అయినాపూర్ గ్రామంలో 100 నుంచి 200 మంది కూలీలు నిత్యం పనులకు వెళుతున్నారన్నారు. ఎండలకు సేద తీరేందుకు పనుల వద్ద నీడ వసతి కల్పించాల్సి ఉండగా ఎక్కడ కనబడడం లేదని వాపోయారు. పనులకు వెళ్లే కూలీలకు సామాగ్రి , తాగునీరు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచడమే కాకుండా రవాణా వసతి కల్పించాల్సి ఉన్నప్పటికీ ఏమి చెల్లించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చిన కూలీలకు నీడ వసతితో పాటు అన్ని రకాలుగా భద్రత కల్పించాలని ఉన్న అవేమీ ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల నీడకు సేద తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది, కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో ఉపాధి కూలీలు తీవ్రమైన ఎండలో పనిచేయడానికి ముగ్గు చూపడం లేదని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి పని చేసే ప్రాంతంలో కనీస సౌకర్యాలు కల్పించి కూలీలకు భద్రతను కల్పించాలని మండల వ్యవసాయ కూలీలు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



నారాయణపేటటౌన్ : మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలని నారాయణపేట స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. ఈ నెల 28న జరిగే ఎమ్మెల్సీ పోలింగ్‌కు సంబంధించి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సెక్టార్, జోనల్, రూట్ ఆఫీసర్లు, పీ.ఓ, ఏపీఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ఈ నెల 28 న ఉదయం 8 గంటల నుంచి సాయం త్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరుగు తుందని, నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 23, 26 న రెండు దఫాలుగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ ఉంటుందని, ఆ శిక్షణలో ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేస్తారని తెలిపారు. ఈ నెల 27న మహబూబ్ నగర్ లోని డిస్ట్రిబ్యూటర్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేస్తారని, వాటితో పాటు ఒకే నంబర్ కలిగిన రెండు బ్యాలెట్ బాక్స్‌లను అందజేస్తారన్నారు. నారాయణపేట జిల్లాలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అంతా కలిపి మొత్తం 205 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని, వారికి గుర్తింపు కార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 27 న ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూటర్ సెంటర్‌లో ఎన్నికల సామాగ్రిని తీసుకునేటప్పుడు నిశితంగా పరిశీలించి, బ్యాలెట్ పేపర్లను సరిచూసుకొని, పోలీస్ ఎస్కార్ట్ మధ్య నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సామాగ్రిని తీసుకువచ్చి ఒక గదిలో భద్రపరచాలన్నారు. మరుసటి రోజు 28 న ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని తెలిపారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, నాలుగు గంటల లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఎంత మంది ఓటర్లు ఉన్న వారు ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగుతుందని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో ఇన్ సైడ్, అవుట్ సైడ్ లో రెండు సిసి కెమెరాలు ఉండేలా సంబంధిత ఏజెన్సీ తో మాట్లాడి వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. 27న ఉదయం నుంచి 28 సాయంత్రం వరకు నారాయణపేట ఎంపీడీవో పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపారు. కేంద్రం లోపల ఒక వెయిటింగ్ గదితో పాటు ఓటర్లకు కనీస వసతి సౌక ర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఒక్కో పార్టీ తరఫున ఒక ఏజెంట్, ఒక రిలీవర్ కు మాత్రమే కేంద్రంలో ఉండేందుకు అనుమతి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, పోలీసులు, ఇతర సిబ్బందికి భోజన వసతి కల్పించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ, ఏపీఓ, సెక్టార్, జోనల్, రూట్ అధికారులకు ఐడీ కార్డులు ఇవ్వాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఓటర్లుగా ఉన్న ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు, ఎమ్మెల్యే లు పార్టీ గుర్తులు, కండువాలు, పార్టీ రంగులు కలిగిన చేతి రుమాళ్ళ తో పోలింగ్ కేంద్రానికి రావడం నిషేధమని, పోలీసు శాఖ అధికారులు ఓటర్లకు పోలింగ్ కేంద్రం బయటే ఈ విషయాన్ని చెప్పి, అలాంటి వేమీ లేకుండా వారిని కేంద్రం లోపలికి పంపిం చేలా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పోలింగ్ ముగిగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులు, మిగిలి పోయిన బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రిని సరిచూసుకొని, పూర్తి డిక్లరేషన్ తో తిరిగి మహబూబ్ నగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు బస్సులో పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసెప్షన్ సెంటర్‌కు తరలించే సమయంలో బస్సును మధ్యలో ఎక్కడా ఆపరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధు సూదన్, ఎస్.డీ సీ. రాజేందర్ గౌడ్, జెడ్పీ సీఈఓ శైలజ, డిప్యూటీ సీఈవో జ్యోతి, డీ.ఎస్.పీ నల్లపు లింగయ్య, సెక్టార్, జోనల్, పివో , ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

బోర్డర్ పోలీసుల సమన్వయ సమావేశం



నారాయణపేటటౌన్ : కర్ణాటక, తెలంగాణ రాష్ట్రలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం కర్ణాటక రాష్ట్రంలోని కల్బుర్గి జిల్లాలోని చించోలి డీఎస్పీ సంగమంత్ హిరేమత్ ఆధ్వర్యంలో సేడం సర్కిల్ ఆఫీస్ లో బార్డర్ పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు బార్డర్ పోలీసులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద అధికారులు సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. బార్డర్ చెక్‌పోస్ట్ లలో అక్రమంగా డబ్బు, మద్యం,గంజాయి బంగారం ఇతర విలువైన వస్తువులు రవాణా జరుగకుండా సమన్వయంతో పనిచేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. బోర్డర్లలోని గ్రామలలో నకిలీ ఓటర్ల పై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. బార్డర్ పోలీస్ స్టేషన్లలో క్రైమ్‌కు సంబంధించి, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ బాలకృష్ణా రెడ్డి, తాండూర్ రూరల్ సీఐ, అశోక్ నారాయణపేట సీఐ శివశంకర్, కొడంగల్ శ్రీధర్ రెడ్డి, కర్ణాటక బోర్డర్ లో ఉన్న సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

జీవకోటి మనుగడకు నీరే ఆధారం

- జాతీయ హరిత దళ, ఎర్త్ క్లబ్ పాఠశాల స్థాయి సమన్వయకర్త వార్ల మల్లేశం
- ఘనంగా ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం



కోస్గి : సకల జీవ జాతుల మనుగడ నీటిపైనే ఆధారపడి ఉందని ప్రతి జీవికి నీరే ప్రాణాధారమని జాతీయ హరిత దళ, ఎర్త్ క్లబ్ పాఠశాల స్థాయి సమన్వయకర్త వార్ల మల్లేశం అన్నారు. శుక్రవారం ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ముశ్రిఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్త్ క్లబ్ విద్యార్థులు నీటి పొదుపు ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మానవ నాగరికత కూడా నీటి ఒడ్డునే మొదలైందని గుర్తు చేశారు. రోజు రోజుకి పెరుగుతున్న భూతాపం, అడవుల నరికివేత, అవసరాలు మించి పెద్ద మొత్తంలో నీటిని వృధా చేయడం వంటి చర్యల వల్ల జీవ జాతికి నీటి కొరత ఏర్పడు తున్నదని అన్నారు. వర్షం నీరు నిల్వ చేసుకోవడం పై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని, జలవనరుల కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందని గుర్తు చేశారు. ప్రతి నీటి చుక్క విలువను గుర్తించి పొదుపుగా వాడుకోవడం అలవాటు చేసుకోవాలని, చెరువులు కుంటల్లోకి వర్షం నీరు మళ్లించి భూగర్భ జలాలను పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత- పొదుపు ఆవశ్యకత అనే అంశం పై చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. అంతకు ముందు కర్ణాటక రాజధాని బెంగుళూరు లోని ప్రస్తుత నీటి కొరత విపత్తు దృశ్యాలతో కూడిన డ్యాక్యుమెంటరీ చిత్రం తిలకించారు. తెలంగాణ రాష్ట్రం లోని వివిధ ప్రాజెక్టుల్లో వరద నీరు నిల్వ చేస్తున్న తీరును వాటి లాభాలను వీడియో ప్రదర్శన ద్వారా తిలకించారు. అనంతరం నీటిని పొదుపు చేస్తామని, వృధాను అరికడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ ఉపాధ్యా యులు ఉపేందర్, మాధవరెడ్డి రాజశేఖర్, నర్సింహారెడ్డి, సుధారాణి, వినీత పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నర్వ : నర్వ మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్ లో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థి ఉపాధ్యాయులు ముందుగా రోజు మాదిరిగానే ప్రేయర్ నిర్వహించి విద్యార్థులను క్లాస్ రూముల లోకి పంపించారు.జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలను విద్యార్థులకు వేసి జవాబులను రాబట్టారు. అనంతరం ఎవరికి కేటాయించిన పీరియడ్లలో వారు తోటి విద్యార్థులకు పాఠాలుబోధించారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధి, కారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహ రించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

క్రిష్ణా : మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. పాఠాలు చెప్పడంతో పాటు, కలెక్టర్, డీఈవో, ఎంఈవో లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం దండు శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ పాత్రను పోషించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. శివరాజ, జీ. వెంకటేష్, గ్రామ మాజీ సర్పంచ్ జయలక్ష్మితిప్పయ్య, శ్రీనివాసులు, ఉప సర్పంచ్ యస్ అశోక్, బి మల్లికార్జున్, డీ. ఆనంద్, ఎస్ వెంకటేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.





నీటి రక్షణ పై అవగాహన

ఉట్కూర్: నీటిని ఒడిసిపెట్టడంతో భావితరాలకు కాపాడుకుందామని ఎంఈఓ ఎర్త్ క్లబ్ లీడర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామ ఉన్నత పాఠశాలలోని యంగ్ ఎర్త్ క్లబ్ లీడర్ల ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి దాపరిస్తున్న వేళ పశుపక్షాదులకు నీటిని అందించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాతంతంతంతంతంతంతంతధ్యాయులు ఉపాధ్యాయ బృందం రాయల్ హన్నా, నరసింహ, కృష్ణమ్మ, భాస్కర్, శ్రీధర్, లక్ష్మణ్,సవంత, జ్యోతి,రఘు, రేవతి, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి అరుణను గెలపించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య

మక్తల్ : మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఏ.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి , అసెంబ్లీ ప్రబారి బొక్క బాల్ రెడ్డి హాజరై దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రధాని చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, విద్యాసాగర్, ప్రతాప్ రెడ్డి, కల్లూరి నాగప్ప, భీమ్ రెడ్డి, బుడ్డన్న, నారాయణ, మల్లికార్జున్ ,రాజశేఖర్ రెడ్డి, కొండయ్య గోపాల్ రెడ్డి,లక్ష్మణ్, శ్రీనివాస్, క్యామ భాస్కర్, హరీష్, నరసింహ, నరేందర్, లింగం రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌మాల భూ బాధితులను.. అడ్డుకున్న పోలీసులు

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాలోని మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల 4 మండలాల పరిధిలోని 19 గ్రామాల మీదుగా 56 కిలోమీటర్ల మేర నిర్మాణం కాబోతున్న భారత్ మాల జాతీయ రహదారి భూ బాధిత రైతులకు బహిరంగ మార్కెట్ ప్రకారం ధర, నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేయాలని శుక్రవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బయలు దేరిన భారత్ మాల భూ భాదిత రైతులను పోలీసులు అడ్డుకున్నారు. అధికారుల తప్పులకు కార్యాలయాల చుట్టు, ఏ నేరము చేయని రైతులని కోర్టుల చుట్టూ తిప్పుతున్న కేంద్ర ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరిని కలెక్టర్‌కు వివరించాలని బయలు దేరిన రైతులను పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం రైతులు స్వామీ వివేకానంద మున్సిపల్ పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు భూ బాధితులు మాట్లాడుతూ గత ఐదు ఆరు సంవత్సరాలు అర్థ దశాబ్ద కాలంగా భారత్ మాల భూ బాధితుల ను అధికారులు ప్రభుత్వము వేధించి వేపుక తింటున్నదని , వెంటనే కాలయాపన చేయకుండా భారత్ మాల బాధితులకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిగా ఉన్న గోవా టు హైదరాబాద్ రోడ్డుకు ఎకరాకి కోటిన్నర రెండు కోట్ల రూపాయల విలువ ధర పలికే భూములకు ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు మాత్రం ఎకరాకి 4 , 5 లక్షల రూపాయల పరిహారం ఇస్తామంఅంటూ పేద రైతుల తో బేర సారాలు ఆడటం ఎంతవరకు సమంజసమైనదని ప్రశ్నించారు. ఈ కార్యక్ర మంలో భారత్ మాల రైతులూ భూ బాధితులూ రంకుల రామలింగమ్. ప్రసాద్ , దామోదర్ రెడ్డి , ఎర్ర కొండన్న, సుధర్శన్ గౌడ్. డబ్బ శంకర్ , సలీం ,రంగారెడ్డి, చంద్రకాంత్ గౌడ్ , అలీంపాష , సర్దార్, కుర్వ బాలరాజ్ , విజయభాస్కర్ రెడ్డి , బాబు, గుడిసె కుర్మయ్య, రాంరెడ్డి , వీరేశ్వర్ రెడ్డి , కటికే పీర్ సాబ్ , రజాక్, సత్తార్, శణ్ముఖం, రాజప్ప, బోయ వెంకటన్న, కుర్మప్ప నర్సిములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



చెట్టుపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

బాలానగర్ : మండల పరిధిలోని గంగాధర్‌పల్లి గ్రామానికి చెందిన శంకరయ్య(40) శుక్రవారం చింతపండు రాల్పడానికి వెళ్లి కాలుజారి కిందపడి మృతి చెందినట్లు ఎస్సై త్రిపాఠి తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తునారు. శవాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి పంపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత : బాలనగర్ మండల పరిధిలోని కుంటలంపు తాండా నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను బాలానగర్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. వాగు నుండి షాద్‌నగర్ పంపుతున్నట్లు సమాచారం మేరకు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం పట్టివేత : బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవిల్లి గ్రామంలో శంకరమ్మ గౌడ్ కిరాణం కొట్టులో 60 బాటిల్లు మద్యాన్ని బాలానగర్ పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే బెల్ట్ షాపులకు మద్యం నిషేధం ఉన్న యథేచ్ఛగా అమ్ముతుండటంతో శుక్రవారం బాటలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

మాజీ అడ్వకేట్ జనరల్ ఔధార్యం

నవతెలంగాణ - ఆత్మకూరు



అమరచింత పట్టణ కేంద్రంలో తాగునీటి ఎద్దడి తీర్చేందుకుగాను రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్, హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దేశాయి ప్రకాష్ రెడ్డి ఔదర్యాన్ని చాటుకున్నారు. పట్టణ కేంద్రంలో దశమికట్ట, బీసీ కాలనీ తదితర ప్రాంతాలలో 63 వేల రూపాయల ఖర్చుతో మూడు బోర్లను వేయించారు. దీనితో తాగునీటి ఎద్దడి తీర్చిన పట్టణ ప్రజలు దేశాయి ప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈత సరదా.. విషాదం కాకూడదు : ఎస్పీ



జోగులాంబ గద్వాల : తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల, చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలనీ, ఈత వచ్చిన కుటుంభ సభ్యుల సంరక్షణ లోనే చిన్నారులు బావులు, చెరువులు, కాలువలు, కుంటల దగ్గరకు వెళ్లాలనీ, స్కూల్ కు వెళ్ళిన పిల్లలు సాయంత్రము వరకు ఇంటికి రాక పోతే వెంటనే డయల్ -100 కు సమచారం అందించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ %క్మీూరా% సూచించారు. వేసవికాలం సందర్బంగా ఒంటిపూట బడులు ప్రారంభం కావడంతో ఎంతో మంది చిన్నారులు, యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లి ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణలు కోల్పోయో ప్రమాదం ఉందనీ కావున పాఠశాల నుండి వచ్చిన తమ పిల్లల పై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, ఈత సరదా కుటుంబాలలో విషాదం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.పాఠశాల సమయం పూర్తి అయ్యాక పిల్లలు ఇంటికి వచ్చారా లేదా ఎక్కడికైనా స్నేహితులతో కలిసి వెళ్ళారా అనే విషయాలు తల్లి దండ్రులు గనించాలని, రోజువారీగా వచ్చే సమయానికి వారు రాకపోతే ఎక్కడికి వెళ్లారు అనే విషయాలు తెలుసుకోవాలని ఆచూకీ తెలియకపోతే వెంటనే పోలీస్ డయల్ - 100 కు కాల్ చేసి సమచారం అందిస్తే పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకుంటారని ఎస్పీ గారు ప్రజలకు సూచించారు ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత ను నేర్చుకునే చిన్నారులు, యువతి యువకులు ఈత వచ్చిన వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్య%శీ%గా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులు, మహిళలు బట్టలు ఉతికే%శీ%దికు చెరువుల దగ్గరకు కుడా ఈత వచ్చిన కుటుంబ సభ్యుల వెంట మాత్రమే వెళ్ళాలని అన్నారు. చిన్న పిల్లలు స్కూల్స్ సమయం పూర్తి అయ్యక వారి కదలికల పై తల్లిదండ్రులు నిఘా పెట్టాల్సిన అవసరము ఉందని అన్నారు. ఎండాకాలం లో ఈతకు వెళ్ళేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా గ్రామాలలో కళా బృందం ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని అమరవాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ కాలం నేపథ్యంలో ప్రయాణికుల, బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని పేర్కొన్నారు. వారితో పాటు అమరవాయి గ్రామమాజీ ఎంపీటీసీ అమరవాయి కృష్ణారెడ్డి, లతిపూరం వెంకట్రంరెడ్డీ, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, సద్దలోని పల్లి గోపాల్, తిమయ్య , టీకే లక్ష్మన్న , సమెల్, బండ భాస్కర్, నాగరాజు, ధోని అంజనేయులు దేవరాజు గోకారి తిప్పన్న రాజు, వెంకటేష్, చిన్న సంజన్న, నాగేందర్ యాదవ్, పులిపాటి వెంకటేశ్, ఉసిక పరుషరం. కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షులుగా బర్ల రాజు

నవతెలంగాణ - తిమ్మాజిపేట



తిమ్మాజిపేట మండల బీఎస్పీ నూతన అధ్యక్షులుగా బర్ల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఎస్పీ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగర్‌క ర్నూల్ అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు పరుష రాములు ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ తిమ్మాజిపేట మండల నూతన అధ్యక్షులుగా గోరిట గ్రామానికి చెందిన బర్లరాజు ను మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి విస్తృ తంగా పనిచేస్తానని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందనీ, క్యాడర్ సమాయత్తం కావాలనీ పిలుపు నిచ్చారు. గ్రామగ్రామాన పార్టీని విస్తరింప జేసి పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ రాము, కూర్మయ్య శేఖర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మంచాలకట్ట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీ.ఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు శంకర్ మరియు పెంట్లవెల్లి మండల టీఎస్ యుటిఎఫ్ నాయకులు వి.క్రాంతి కమార్ పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు వివిధ పాఠాలను బోధించి ఉపాధ్యాయుల యొక్క స్థానాన్ని నిర్వర్తించారు. బాగా పాఠాలు బోధించినటువంటి విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను అందించారు. అనంతరం ఏడవ తరగతి పూర్తి చేసుకొని పై తరగతులకు వెళుతున్నటువంటి విద్యార్థులు మాట్లాడుతూ తమ తమ అనుభవాలను పాఠశాలలతో తమకు ఉన్నటువంటి సంబంధాన్ని వర్ణించారు. విద్యార్థి జీవితం మళ్ళీ మళ్ళీ రదని కొన్ని రోజుల్లో పాఠశాలను వదిలి ఉపాధ్యాయులను వదిలి వెళ్తున్నందుకు చాలా బాధాకరంగా ఉందని విద్యార్థులు ఉపాధ్యాయులతో ఉన్నటువంటి అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్ రామచంద్రయ్య మరియు ఉపాధ్యాయులు బి. రాజేష్ , జె.సుచరిత, సి. యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సింహాల పోటీల ప్రారంభం

నవతెలంగాణ - గట్టు

మండలం తుమ్మలపల్లి గ్రామంలో గోకారమయ్య ఉర్సు సందర్భంగా తుమ్మలపల్లి రవినాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సింహాలు , సందేపురాళ్ల పోటీలకు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కిష్టాపురం కె. ఉరుకుందు ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు . అనంతరం, సభ నిర్వాహకులు , గ్రామ పెద్దలు కిష్టాపురం కె.ఉరుకుందును శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు, సందెపురాళ్ల ఎత్తు పోటీల్లో రెండో బహుమతి దాత కె. ఉరుకుంద నిర్వాహకులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కే. తిమాప్ప, మేస్త్రి కృష్ణ, ప్రకాష్, రాజేష్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల..

ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి

- బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. రామకృష్ణ

నవతెలంగాణ- కందనూలు

బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే. రామకృష్ణ శుక్రవారం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ పాఠశాలలు ప్రైవేట్ జూనియర్ కళాశాలల వారు నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుత విద్యా సంవత్సరం వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రస్తుతం రిజల్ట్స్ రాకంటే ముందే ముందస్తుగా నిర్వహిస్తూ, ప్రచార హొూర్డింగ్ల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ ఇంటర్ బోర్డు అధికారులు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆఫర్ల పేరుతో ఈ తేదీలోపు అడ్మిషన్ తీసుకుంటే ఇంత ఫీజు రాయితీ అంటూ ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలల వారు రాష్ట్రంలో నిబంధనకు విరుద్ధంగా అడ్మిషన్ల ఫీజుల పేరిట వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని అన్నారు. అదేవిధంగా కొన్ని కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో వారి బ్రాంచ్ లో అడ్మిషన్లు అయిపోయిన కూడా వచ్చే విద్యా సంవత్సరం మొదటి టర్మ్ ఫీజు కట్టించుకుంటున్నట్లు అయితే అలాంటి ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల వారు రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్ల ముందుకు వెళ్తూ మాయ మాటలు చెబుతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ ఫీజు లే వేలాదిగా వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ యాజమాన్యాల దోపిడీ ఆగిపోవాలంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేయాలని అన్నారు.ఈ రాష్ట్రంలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.



పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలి

- పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్



నవ తెలంగాణ - అచ్చంపేట

కేంద్రంలోని బారతీయ జనతాపార్టీ ప్రవేశ పెట్టిన సీఏఏ ఎన్నా ఆర్సీ , ఎన్పీఆర్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అచ్చంపేటలో సీఏఏ చట్టానికి వ్యతిరేకంగా నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాదారు. ఈ చట్టాలు లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశానికి చాలా వ్యతిరేకంగా ఉన్నాయని , ఈ దేశంలోని ముస్లిం మైనారిటీలను, క్రైస్తవులను , రెండవ తరగతి పౌరులుగా పేర్కొనే ప్రమాదముందన్నారు. దేశ వ్యాప్తంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర నాయకులు ముద్దునూరి లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మంతటి పర్వతాలు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం ,కో కన్వీనర్ ఎడ్ల అంబయ్య, తెలంగాణ నిర్వాసిత వ్యతిరేక ఫోరం జిల్లా కన్వీనర్ గోరటి అనిల్ కుమార్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య, ఉపాధ్యక్షులు పంబలి బాలయ్య, సభ్యులు నారుమళ్ల లక్ష్మీనారాయణ, చైతన్య మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ శ్రీదేవి, డీటీఎఫ్ నుంచి జక్క రామస్వామి, మోతిరాం,పాలమూరు అధ్యయన వేదిక నాయకులు గాజుల లక్ష్మి నారాయణ, అశోక్ లతో పాటు ముస్లిం మైనారిటీలు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు అందని అలవెన్స్



హన్వాడ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గతంలో కూలీలకు కల్పించిన అలవెన్సులు ఆగిపోయాయి. 2005 సంవత్సరంలో పథకం ప్రారంభమైన తర్వాత రోజురోజుకు కూలీల సంఖ్యను పెంచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సదుపాయాలు కల్పించాయి వేసవికాలం వచ్చిందంటే కూలీలకు రోజు కూలితోపాటు అలవెన్స్ కలిపి ఇచ్చేది మార్చి నెలలో కూలీ లు చేసిన పనికి అదనంగా 20శాతం ఏప్రిల్ మే నెలలో 30శాతం జూన్లో 20శాతం అదనంగా అలవెన్సులు అందించేవారని, వేసవిలో నేలలు గట్టి ఉండడంతో పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు గడ్డపార కోసం అదనంగా కూలితో పాటు పది రూపాయలు ప్రభుత్వం ఇచ్చేది 2023 సంవత్సరం నుంచి కూలీలకు అలవెన్సులు అందడం లేదు అలవెన్సను ప్రభుత్వం తొలగించాయి పని ప్రదేశంలో నీడ కోసం టెంట్లు ప్రథమ చికిత్స బాక్సులు ఏర్పాటు చేయడం లేదు కూలీల సంఖ్య పెరగాలంటే గ్రామస్థాయిలో రైతులకు అవసరమైన పనులు చేయాలి కానీ అలా చేయడం లేదు ప్రస్తుతం ప్రధానంగా పాటు కాలువలు కందకాలు పనులు జరుగుతున్నాయి గ్రామానికి దూరంగా వెళ్లి కూలీలు పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. ఎండలో రెండు మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి పనులు చేయలేకపోతున్నామని గ్రామం సమీపంలో ఉన్న అందరికీ ఉపయోగములు ఉన్న పనులను చేపట్టాలని రైతులు కూలీలు కోరుతున్నారు ప్రస్తుతం రోజు మండలంలో సుమారు 2000 నుండి 2500 వరకు కూలీలు పని చేస్తున్నా రూ కూలీలకు గతంలో చాలా వెసులు 2023 నుంచి నిలిపివేసి కూలీరేట్లను కేంద్ర ప్రభుత్వం పెంచింది కానీ కొలతలతో ప్రస్తుతం రెండు వందల ఇరవై రూపాయలు దినసరి కూలిని ఇస్తుంది.

వసతులు కరువు..

కూలీలు పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు దెబ్బలు తగిలితే ప్రథమ చికిత్స కోసం కొన్ని మందులు మెడికల్ కిట్టు గతంలో ప్రభుత్వం అందించేవారు పని ప్రదేశంలో కూలీలకు నీడ కోసం టెంట్లు కూడా ఇవ్వడం లేదు గతంలో ఉన్న ప్రభుత్వాలు ఈ సదుపాయాలను కల్పించారు ప్రస్తుతం వీటిని కల్పించడం లేదు రైతులు కోరుకున్న పనులను కల్పించడం లేదు

- కాలే బాలయ్య , కూలీ, ఇబ్రహీంబాద్.

కొత్త సాఫ్ట్వేర్ వచ్చాక అలవెన్స్ ఇవ్వడం లేదు..

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన సాఫ్ట్వేర్ విధానం వచ్చిన నాటి నుండి అలవెన్సులు కల్పించడం లేదు తాగునీటి కోసం మాత్రం కూలి డబ్బులతో కలిపి అదనంగా ఐదు రూపాయలు అందిస్తున్నాం మెడికల్ కిట్టు టెంట్లు ఇవ్వడం లేదు ప్రభుత్వం నిర్ణయం ప్రకారం పనులు చేయాలి ప్రభుత్వం అందిస్తే కూలీలకు

- హైమావతి, ఏపీవో

పంచాయతీ కార్యదర్శుల బదిలీలపై అసంతృప్తి

- ఆకస్మాత్తుకంగా బదిలీలు చేయడంతో అవస్థలు

ఉండవల్లి : జోగులాంబ గద్వాల జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులను ఆకస్మీకంగా బదిలీ చేయడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తు.. అవస్థలు పడుతూ బాధ్యతలు చేపట్టే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తలుచుకుంటే ఏమైనా చేయగలరనేది ఉందని, ప్రస్తుతం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులను ఒక్కసారిగా బదిలీలు చేయడంతో మహిళా పంచాయతీ కార్యదర్శులకు అవస్థలు తప్పడం లేదని విమర్శలు లేకపోలేదు. ఒక్కసారి 100 కిలోమీటర్ల దూరంలో ఉండి విధి నిర్వహణలో చేపట్టడం అక్కడ సమస్యలపై అవగాహన లేకపోవడంతో తదితర కారణాలవతో కార్యదర్శులు విధుల నిర్వహణలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఏమి చేయలేక ఎన్నికల ముందు ఏం చేసినా ప్రయోజనం లేదని, గత్యంతరం లేని దుస్థితిలో ఉదయం నాలుగు గంటలకే లేచి అంతా సర్దుకొని విధుల కోసం పరుగులు తీసే పరిస్థితులు ఏర్పడ్డాయని వాపోతున్నారు. ఇది ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శుల్లోనే ఏర్పడింది. మధ్యకాలంలో సంక పురం గ్రామపంచాయతీ ఐజ మండలంలోని పంచాయతీ కార్యదర్శిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడంతో కార్యదర్శులు దిగులు ఏర్పడింది. జిల్లాలోని 255 గ్రామపంచాయతీలోనూ ఈ దుస్థితి ఏర్పడింది. ఉన్నతాధికారులు నిర్ణయం మేరకు ఏమి చేయలేని దుస్థితిలో పంచాయతీ కార్యదర్శులు కొట్టుమిట్టతో విధులు నిర్వహి స్తున్నారు. ఉండవెల్లి అల్లంపూరు మానవపాడు మండలాల్లోని కార్యద ర్శులు. గట్టు మల్దకల్ తదితర మండలాల్లో విధుల నిర్వహణలో రవాణా సౌకర్యాలు లేక సకాలంలో గమ్యానికి చేరుకోలేక ఇబ్బందుల మధ్యన కాలం చెల్లిస్తూ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ఆసరాగా ఎన్నికలు బాధ్యతలు ఎండాకాలంలో నీటి గోస తదితర వంటి సమస్యలను గ్రామాల్లో కూరుకుపోయాయి. ఏమి చెప్పాలో తెలియక సమస్యను పరిష్కరించలేక విద్యల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు విధుల నిర్వహణలో ఇబ్బందులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.చాలీచాలక జీతాలు ఖర్చులకే సరిపోని దుస్థితి. ఈ మధ్యకాలంలోనే విధులు నిర్వహిస్తున్న జిపిఎస్ . ఓ పి ఎస్ లా కు త్రీ సమస్యలు ఏర్పడ్డాయి. నెలల జీతాలు రాక కుటుంబాలు గడవక. చాలీచాలక జీతాలతో అప్పుల పాలై ఇరుకు ఇబ్బందుల మధ్యన కాలం చెల్లిస్తున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలతో ఉపవాసాలు ఉంటూ కడుపులు కాల్చుకొని విధులు నిర్వహించే దుస్థితి ఏర్పడిందని పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. గ్రామాల్లోని సమస్యలపై అవగాహన లేక పంచాయతీ కార్యదర్శులు ఒకసారిగా బదిలీ చేయడంతో అక్కడ సమస్యల పై అవగాహన లేక సమస్యలు పరిష్కరించలేక ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి విధులు నిర్వహణ కోసం రాత్రి వరకు అక్కడనే ఉండి కాలం చెల్లిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని సమస్యలు. ఎండాకాలంలో నీటి సమస్య, పారిశుధ్యం తదితర సమస్యలు తెలుసుకొని కొనసాగించేందుకు సమయం పడుతుందని, ఇందుకు అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమని పేర్కొంటున్నారు. కొన్ని సంవత్సరాలపాటు అక్కడే పని చేసిన వారికి తెలిసినంతగా ప్రస్తుతం ఇప్పుడు వచ్చిన పంచాయతీ కార్యదర్శులు అవగాహన ఉండదని చెప్పవచ్చును.

ఉన్నతాధికారులు స్పందించాలి..

చాలీచాలక జీతాలతో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను మహిళా కార్యదర్శిలను విధుల నిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని సమస్యలు పరిష్కరించాలని కోరారు. మహిళా పంచాయతీ కార్యదర్శులు చంటి పిల్లలతో కుటుంబ భారం వంటి మీతో పాటు ఉద్యోగుల బాధ్యతలు కీలకంగా మారాయి. ఉన్నతాధికారులు అకస్మాత్తుగా బదిలీ చేపట్టడంతో ఒక్కసారిగా కొంగు తిన్న రూ. ఏది ఏమైనా బదిలీలు కార్యదర్శులకు అసంతృప్తిగా మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు. లేదంటే ఇబ్బందుల విధినిర్వహణలో న్యాయం చేయలేమని పేర్కొంటున్నారు.

కాంగ్రెస్ యువ నాయకుడిని.. పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండల కేంద్రానికి చెందిన సరిత తిరుపతయ్య సోషల్ మీడియా ఇంచార్జీ కాంగ్రెస్ యువ నాయకుడు ధరూర్ రవి గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు తిరుపతయ్య పరామర్శించడం జరిగింది.వీరి వెంట శ్రీనాథ్ రెడ్డి, కురువ శ్రీనివాసులు,జైపాల్ రెడ్డి, దేవన్న,తిరుమలేష్,మద్దిలేట్టి,బోయ మల్లన్న తదితరులు ఉన్నారు...

